
శ్రీ

Reg. No. M. 2580 సంవత్సర చందా రు ౪ లు

సం॥ చందా రు ౪ లు




జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు.

సంపుటము. ౨ | శనివారము ౧౨-౧౧-౩౨ నెల్లూరు | సంచిక ౬-౧౦

# జమీన్ రైతు వారము.

## ఆక్షేపక సభలు.

ఈ క్రింది ప్రదేశములలో జమీన్ రైతువారమున ఆక్షేపక సభలు జరిగి, ప్రభుత్వపు బిల్లును ఆక్షేపించుచు, రైతుబిల్లును ఆమోదించుచు, తీర్మానముల గావించిరి.

## వెంకటగిరి ఎస్టేటులో.

(1) మోపూరు, (2) కొట్టికాడు (3) పాకపూడి (4) అలిమిలి (5) జయంపు (6) వెంబులూరు (7) సంగంపల్లె (8) వాక్కం (9) వెలంపల్లె (10) కన్నపల్లె (11) దేవులపల్లె (12) పంటవారిపల్లె (13) చాపలపల్లె (14) నిండలి (15) వెలికల్లు (16) మార్లగుంట (17) మాధనపట్యపాళెం (18) డక్కిలి (19) కోటపోలూరు (20) చేనిగుంట (21) అడగుంటాల (22) గొడ్డగుంట (23) రామాపురం (24) వెంకటకృష్ణపాళెం (25) పారపోలు మొదలగు గ్రామాలు.

## పిఠాపురం ఎస్టేటులో

తే 25-10-32 దిని పిఠాపురం డివిజను ఇసుకపల్లెగ్రామములో శ్రీ నడింపల్లి సూర్యనారాయణ రాజుగారి అధ్యక్షత క్రింద జమీందారీ రైతుల సమావేశము జరిగి అందులో ఎస్టేట్సులాండు ఆక్టుసవరణకు సంబంధించిన 6 తీర్మానములు చేయబడినవి. (తీర్మానములు ముందుసంచికలో ప్రకటింపబడును.)

## పర్లాకిమిడి ఎస్టేటులో

తే 31-10-32 దిని పర్లాకిమిడి రైతులసంఘమువారి ఆధ్వర్యమున, గురండి గ్రామములో పర్లాకిమిడి రైతుల అవసర సమావేశము జరిగినది. సంఘాధ్యక్షులగు శ్రీ మార్గవారి కృష్ణజన్నా మహాశయులు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. ఇచ్ఛాపురంనుండి శ్రీయుత పులెల శ్యామసుందరరావుగారు దయచేసిరి. మద్రాసు ఎస్టేట్సులాండు ఆక్టును సవరించుటకు గవర్నమెంటువారు బిల్లుపెట్టగ కారణములను అందలిలోపములను, సెలెక్టుకమిటీవారి నివేదిక ఏవిధముగా బిల్లుకన్న రైతులకు హానికరముగా వున్నదిన్ని, శ్రీయుత పులెల శ్యామసుందరరావు, కన్నేపల్లి సత్యనారాయణగార్లు బోధించిరి. పిమ్మట కొన్ని తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి. తమ ఓట్లతో సభకువచ్చి తమహానికి జమీందార్లు ప్రయత్నించుట రైతులు చాల నిరసించిరి.

# ఎలెక్షన్—ఎస్టేటువారి కుట్రలు.

(వెంకటగిరి విలేఖరి.)

ఈ నెల 22 వ తేదీ శ్రీయుతులు నెల్లూరు గోవిందురెడ్డి, పుత్తేటి నారాయణరెడ్డి, గుజ్జలపూడి వెంకటసుబ్బారామయ్య, మాదమాల చెన్నారెడ్డి, కోలా వరదప్పనాయుడు, పట్టంరెడ్డి రామకృష్ణారెడ్డి, వెంకటగిరి తాలూకా జిల్లాబోర్డు, తాలూకా బోర్డు, యూనియను వోట్ల ప్రచారం నిమిత్తమై వెంకటగిరి డివిజన్ జయంపు, నల్లపాటిపాలెం, గొట్టికాడు, బాలాయపల్లి, మన్నూరు, అలిమిలి, గ్రామములకు వెళ్ళినారు. 23-వ తేదీ బాలాయపల్లి వెంకట రామారావు గారు మునిసిపల్ కోర్టు నుండి వచ్చిరి. జయంపు, గొట్టికాడు, గ్రామములకు వెళ్ళి, రాజాగారి పక్షమువారికి ఓట్లు ఇవ్వవలసినదనియు, రైతులపక్షమువారికి ఓట్లు ఇచ్చినట్లయితే మీకు నానాయిబ్బందులు కలుగునని బెదరించినారట. గొట్టికాడు గ్రామమునకు వెళ్ళి బాలాయపల్లి వెంకటరామారావుగారు దేవదేవాగిరిము వ్రాసుకొని దానిలో రైతులను చేవ్రాలు చేయమన్నారట! చదివితే చేవ్రాలు చేస్తామని రైతులన్నారట! చదివినారట అందులో పుత్తేటి నారాయణరెడ్డి వగైరాలు కంచెల పుల్లరి శిస్తులు రాజాగారికి కట్టవద్దు అని బోధించినట్లు చదివినారట; వారు వోట్ల ప్రచారమునకై వచ్చినారుగాని వేరేవిధమైన విషయములకు రాలేదు. కనుక మేము


## త్రివేణి.

మత, సాంఘిక, ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక విషయముల నిష్పక్షపాతముగ చర్చించు వార పత్రిక. సంవత్సర చందా రూ 4/- మాత్రము. నలయువారీ క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకొనుడు.

మేనేజరు,
"త్రివేణి"
323, హైరోడ్డు,
తండియార్పేట, మద్రాసు.


చేవ్రాలు చేయమనలేదని రైతులు చెప్పినారట. కనుక మీరు శిస్తులు ఇవ్వవద్దని ప్రచారం అర్థం చెప్పుకొని పోలీసువారి సహాయము తీసుకొని ఓట్ల ప్రచారమునకు భంగము కలిగించవలెనని యున్నట్లు తెలియుచున్నది.

ఈ నెల తే 25 ది బాలాయపల్లి సబ్ఇన్స్పెక్టరువారు జయంపు, గొట్టికాడు వగైరా గ్రామములకు వెళ్ళి రయితుసంఘమువారు మీగ్రామములకు వచ్చినారే రాజాగారి శిస్తులుగాని పుల్లరిగాని యివ్వవద్దని మీకు బోధించినారా? అని రయితులను బెదిరించి అడిగినారట అయ్యా! వారు ఓట్ల ప్రచారమునకు వచ్చినారుగాని, యీ విషయమేమియు చెప్పలేదని రయితులు చెప్పినారట! అయినను నేటి, సబ్ఇన్స్పెక్టరు అలిమిలి గ్రామమునకు వెళ్ళి గ్రామమునకు వెళ్ళి "స్టేటుమెంటు" తీసుకొనినట్లు తెలియుచున్నది. ఈ ఓట్ల నాటకములో మా తాలూకాలో రాజాగారి పురోహితుల ప్రచారమేగాక యితర పురోహితుల ప్రచారముకూడా తీవ్రముగా సాగుచున్నట్లు తెలియుచున్నది.

# కుమార రాజాగారి జిల్లా బోర్డుప్రెసిడెంటు పదవి పోయినది.

నెల్లూరుజిల్లాబోర్డులో జూలై 1 తేదీనుండి అక్టోబరు తే29వరకుజరిగిన రెండుమీటింగులకుహాజరుకానందు వల్ల కుమార రాజాగారి మెంబరు పదవియు, దాని తోటి అధ్యక్షపదవియు, తొలగిపోయినవి. కాని మెంబరుపదవిని బోర్డుమీటింగులో సభ్యులు రెస్టోరు చేయవచ్చునుగాని అధ్యక్ష పదవిమాత్రము అట్లు చేయుటకు వీలులేదు. తిరుగా సభ్యులలో ఎన్నికలు జరుగవలెనని యుండెను. కాని రాబోవు జనవరిలో గ్రామకమిటీలు రావచ్చునుగాన యీలోపల ప్రెసిడెంటు ఎలెక్షన్ అవసరములేదను అభిప్రాయము కద్దు. కాని కుమారరాజు ఓట్ల లెక్కల్లో హైకోర్టున కెక్కియున్నది. గాన తిరుగా ఎలెక్షన్ లేదులు మారవచ్చునని వదంతియున్నది. అట్లయినచో ప్రెసిడెంటు ఎన్నిక యీ లోపల జరుగవలసియుండును. అంతా జమీందార్ల చేతులలో నేయున్నది.

"ఒకవిలేఖరి".

# న్యాయస్థాన తీర్పులు.

పి. అంకయ్యారెడ్డి బి. ఏ. బి. యల్.
గూడూరు.

### కలకత్తా 52-179.

ప్రతివాది కనపడక పోయినంతమాత్రమువనే సి. పి. కోడ్ 5-వ ఆర్డరు 17-వ రూలు ప్రకారము తెలుపునకు సమ్మను కరపించి పోకూడదు. అయినా సాధ్యమైనంతవరకు ప్రతివాదిని వెదకుటకు ప్రయత్నించి అప్పటికి కనపడక పోయినయెడల రూలు ప్రకారము చేయవచ్చును. వైవిధముగా సమ్మను జారీచేయుటకు పూర్వము అయినా ప్రతివాది సాధారణముగా ఏయేస్థలములలో ఏయే కాలములలో వుండునో విచారించి సదరు ప్రదేశములలో అట్టికాలము నందు కనపడనియెడల వైకల్పిక పద్ధతిని అవలంభించవచ్చును.

### బొంబాయి 30-623.

ప్రతివాది ఇంటిలో లేనికాలమునందు అమీనావచ్చి అతని (adult) కుమారుని సమ్మను తీసుకొమ్మనగా అతను నిరాకరించినాడు. బొంబాయి హైకోర్టువారు ఇంతమాత్రమునకే సమ్మను తెలుపుకు కరపించకూడదనియు, ప్రతివాది ఎక్కడవుండునదీ సమాచారము లతనిని అడిగి తెలిసికొని అతనిని వెతుకుటకు సాధ్యమైనంతవరకు ప్రయత్నము చేయవలయునని తీర్మానించిరి.

### బొంబాయి 21-223.

ప్రతివాది ఇంటినుండి కొద్దికాలము బయట పోయియున్నప్పుడు అతని తరుపున జవాబుచెప్పుటకు ఇంటిలో అతని ఏజంటుగాని, మొగవారు ఎవ్వరుగాని లేకపోయినయెడల అమీనా అతను తిరిగి ఎప్పుడువచ్చునో విచారించి అప్పుడు సమ్మను తిరిగి తీసుకొని పోవలయును.

### 21 మద్రాసు 419. 29 మద్రాసు 324.

పై తీర్పును మద్రాసు హైకోర్టువారు కూడా అంగీకరించిరి.

### అలహాబాదు 24-302.

అలహాబాద్ హైకోర్టువారు అమీనాకు ప్రతివాది ఎక్కడవుండే స్థలము తెలిసినయెడల తెలుపునకు సమ్మను అతికించకూడదని తీర్మానించిరి.

[ఈతీర్పుల గమనింపకనే, రివిన్యూ కోర్టులు రెంటుసూట్లలో యక్సుపార్టీ డిక్రీలు చేయుట శోచనీయము. ఇకనైనను రివిన్యూకోర్టులవారు న్యాయమును గమనింతురుగాక.—జ. రై. సంపాదకుడు]

## ఓ రిట్రెంచిమెంటా!

రవి అస్తమించని బ్రిటీషుప్రభుత్వ మునందు మోగ్రించిన ప్రతిభ చాలదని యీ జమీందారులవద్ద చేరినావు? అచ్చోట నీకార్య క్రమమంతయు సరినేర్పుతో చలాయించితివనుకీర్తి నెట్లో నార్జింపగలిగితివిగాని, యిచ్చోట నీస్థానమునొసగుట కనుమతమైనను అవకాశమివ్వక, సర్వశక్తియుతుడవగు నిన్నరచేతియందు నిడుకొందురే! యిచ్చటికినీవు చందనాదితాంబూలములతో నాహ్వానింపబడితివా లేక పిలువని పేరంటముగా వచ్చిచేరితివా? యెట్లయినగానిమ్ము యింతస్వల్పకాలములోనే అందరినోళ్ళలో అవ్యక్తుడవనిపించుకొంటివి. ముందున్నది ముసళ్ళపండుగ. చేయరాని పనుల నికెన్నిటినో నీవలనచేయించుటకు ప్రతినబట్టియున్నారు. యిదంతయునేను హెచ్చరించుచున్నానని నామెడనాగ్రహముబూనినను నన్నేమియు చేయజాలవు. నేనునీచెంతలేను. అయినను సర్వకాలములయందు జమీందారుల శ్రేయస్సు కోరువారలలో నేనొకడని మాత్రము మరువవద్దని కోరుటయే నాపని.

మానవసంఘమునేగాక, మానవజాతిని సంయితము పీల్చిపిప్పిజేయు దుర్వ్యసనములలో నగ్రగణ్యమంటు చనదారు వేశ్యాటనమును నీవుకేరియుండు స్థానముల ప్రథమమున గమనించవలసియున్నది అవి వాహితమునూగారున్నపుడు వ్యభిచారవహారవ రించినతప్పులేవను మెప్పునేదా తుల సలహాల వినిమో పండెంపు సంవత్సరముల బాలుడయినప్పటికే పకరానిపాటను బతినానను కొనుము. అవివెనుకటి రోజులట. యిప్పట్లో మొప్పేటును సంపాదింప గలుగజేసి తమపరి హాసనంతురాలును, భాగ్యశీలయును కన్యను పరిణయ మాడింపజేసినను, వుంపుడుగత్తెను బకరాత్రి కన్నులారనా చకపోయిన, భోజనపానీయముల నైతమున దలిపేసి పసిబిడ్డలమాదిరి యెప్పుడును వారి వద్దనే చేరితివి. మా భాగ్యమేగాని యెట్టులనీకార్యమును సాధించెదవో? అనుదులుమందు నీకు పెట్టినయెడల ఆ సాని యింటిముందుండు యేనుగల ప్రక్కనునీవొక యేనుగవలె నిలువఁబడి కావలికాయుదువేమో. జాగ్రత్త సుమా!

బహిరంపర చుద్యోగుని గాంచి నంతనే నీకుగూడ భయముగలిగినట్లున్నదే! వారి బంధువర్గములోని వారెల్లరు పలుకుబడికలవారలని అధైర్యపడితివా? లేక శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయమునకేగునపుడు తోవలో యేమైన భయముగలిగినదా? యివికానిచో, సర్వమేధావంతులనని తమకు తామే ప్రప్పొంగిపోవు రాజకుమారులవద్దనే క్షణమాత్రములో సూర్లసంఖ్య రూప్యములు మటుమాయమైపోయినవను గాఢవిష్య చేసెనువార్తవద సంయితముపై తెలివి తెల్లవారినట్లున్నదే!

తండ్రియును, కుమారుడును, మాసమునకు సుమారు పదివందలరూప్యముల వేతనముతో ఆఫీసుమేడ మెట్లుక్కుటదిగుటలోనే కాలముగడుపుచుండుట చూచుచుండియు పూరకనే యికిలించుచున్నావు.

వ్యాయామ క్రీడా రంగమునందు భారతీయులు మహోన్నత దశనార్జించి, సకలప్రపంచమునందుగూడ శభాస్ అనిపించుకొనినయంతటి కీర్తివంతులయిన యీసమయమునందు నేనో అనవసరమును అవ్యక్తంబగు భోక్యమును గలిగించుకొంటివి.

పాతకాలమునుండి పాయనసమయమువరకు ఆఫీసులలో గుమాస్తాలుగా పనిచేసినగాని ఆడజను రూప్యములు మాసమునకు లభింపని యీకాలమునందో లేక మైసూరినో గుమాస్తాల నోటమట్టివేసి నంతనే నీవు ఘనకార్య మొనర్చినానని యిచ్చట యెవ్వరును పొగడుటలేదు.

భోజనపానీయములందు గూడ ప్రవేశించితివటనే! పోనీ, నీమహోపకారము వలనయినను మావారలు ఉచ్చిష్టాన్న భక్షణము కొంతవరకైతేనే మటుమాయమైపోవగలదు.

తంజనగరమున జరిగిన బ్రాహ్మణేతర మహాజనసభకేగిన డెలిగేట్లకు Family tickets గూడలభించిన సంగతేమైన యెరుగుదువా? Family tickets అంటే ఒక కుటుంబములో యెంతమంది పురుషులుంటే అందరికిని మహాజన పట్టాము గట్టించుట. తంజనగరములో చేయుటకెత్తించుట.

యింతకును నివారించు అకృత్యములు నీవు తెలిసికొనకయే చేయుచున్నావని యింతగా విన్నవించుకొంటిని. యిప్పటికైనను నీవైఖరిని మార్చుకొని కడుజాగ్రత్తగా మెలంగు ఆలోచనాశక్తి, వివేకము, నేర్పు, దయాగుణము అతిశీఘ్రకాలములోనే నీకు ప్రసాదించుగాక.

మల్లిసెట్టి వెంకటకృష్ణయ్య.

## కాళహస్తి సత్రము.

కాళహస్తి క్షేత్రమునకు యాత్రవచ్చు బ్రాహ్మణులకు పేగలు శ్రీ ప్రసన్నగిరి స్వాములవారి సత్రమునందును. రాత్రి [illegible] భోజన వసతులును. [illegible] పాత్రా సామానవసతిచేయుచున్నను. [illegible] సత్రములో [illegible] [illegible] 7 ఘంటలలోగా తెలిపి [illegible]

కొండపి సుబ్బరాయ,

మేనేజరు అండ్ మెంబరు.

# తూర్పు గోదావరిజిల్లాలో తాలూకా, జిల్లాబోర్డు ఎన్నికలు.

—(౦)—

జమీందార్ల భగీరథప్రయత్నములు

---

పిఠాపురములో మహారాజావారి విందు

---

తూర్పు గోదావరిజిల్లాలో తాలూకాబోర్డు, జిల్లాబోర్డులకు పూర్తియెన్నికలు జరిగినవి. జిల్లాబోర్డు మూడుస్థానములకు నేడు దరఖాస్తులు దాఖలుచేయబడినవి. ఎన్నికలు నవంబరు 22-వ తేదిని జరుగును. కాని ఒకసంగతి మరువజనదు. గతనెల 16-వ తేది ఆదివారము సాయంకాలము పిఠాపురము ఉన్నతపాఠశాలలో జరిగినవిందు సందర్భమున పిఠాపురము మహారాజావారిచ్చిన ఉపన్యాసము కొంచెము విమర్శింపవలసియున్నది. నూతనముగా ఎన్నుకొనబడిన తాలూకా, జిల్లాబోర్డుసభ్యులకు విందుజరిపిరి. మహారాజావారి ఉద్యోగులు, కవులు, అర్థులు రైతులు మొత్తము యిన్నూరుమందివచ్చిరి. ఆసమయమున మహారాజావారు ప్రసంగించుచు, తాలూకాబోర్డు, జిల్లాబోర్డు ఎన్నికలవిషయములో తానేమియు స్వయముగాకలుగజేసికొన లేదనియు, ప్రజలే తమయిష్టమువచ్చినవారిని ఎన్నుకొనిరనియు, ఆరోజు విందుకుతమ్ముళ్లను, వారికొమారు లిరువురిని, అల్లుళ్ళనిద్దరిని ఆహ్వానించి, గౌరవించినందులకున్ను, ప్రజలందఱు తమయందు భక్తికలవారై యున్నందులకు, తమకుటుంబమువారు కృతజ్ఞులమని శలవిచ్చిరి. అంత్యమున ముగించుచు " మీమేలే, నామేలు, మీక్షేమమే నాక్షేమము" అనిముగించిరి.

ఇదంతయు బాగుగ నేయున్నది. కానిగత ఎన్నికలలో పిఠాపురం మహారాజావారి దివాను కోశా వెంకటసుబ్బారావునాయుడు, కానేదారు సిళ్ళారిశెట్టి రంగబ్రహ్మారావునాయుడు, రాజాగారి భావమరిది దామెర సీతారామస్వామిగార్లు ఎస్టేటు పక్షమునచేసిన ప్రచారముచూచిన, వినిన, మహారాజావారి మాటలు బూటకములగును. రయితుపక్షమువారిని పూర్తిగ ఓడగొట్టి తాలూకాబోర్డు పన్నెండు స్థానములు జిల్లాబోర్డు నాలుగుస్థానములు ఎస్టేటువారే ఆక్రమించుకొనిరి. ఎన్నికలలో ఓట్లను ఎస్టేటు పార్టీవారికివ్వనియెడల, మహారాజావారు రయితులకు పంటకు నీరుయివ్వమనియు, బకాయివున్న శిస్తులు తక్షణమేజప్తుచేసి వసూలుచేయుదుమనియు, గ్రామములో రయితులకు ముజారాలిచ్చుపద్ధతి మానుదుమనియు, యింకా యితరవిధముల బెదరించిరి. దీనికి రయితులేసాక్ష్యమిచ్చుచున్నారు. మరియు ఒకరిద్దరు పెత్తనదార్లకు ముజారానిలిపివేసిరి. పిఠాపురపు ఫిర్కానుండి తాలూకాబోర్డుకు జిల్లాబోర్డుకు అభ్యర్థిగ రైతుపక్షమునుండి పిఠాపురము రాజావారి గ్రామమునసబు, రాజావారి భావమరిదికి రాజావారి కానేదారుకు ఎన్నికలకు నిలచినారు. అగ్రాసనమునసబు చక్రవర్తుల పద్మరాజు, పిఠాపురము యూనియనుబోర్డు అధ్యక్షులుగా ఎన్నుకొనబడియున్నాడు. ఎన్నికలలో యీతనిని ఓడకొట్టుటయేగాక ఎన్నికల సమయమందే యూనియనుబోర్డు అధ్యక్షునిమీద విశ్వాస రాహిత్యతీర్మానము పెట్టించిరి.

ఇందు కొంతమంది సభ్యులకు విశ్వాస రాహిత్య తీర్మానము పెట్టుటకు మనస్సాక్షికి వ్యతిరేకముయినను మహారాజావారు సామదానములు రెండున్ను ఉపయోగించి, పూర్తిగా సభ్యులచేత అంగీకరింపచేసి వారి ఆశ్రితుడు సముద్రాల భాష్యకారాచార్యులు గారి నెన్నుకొనిరి. విరవాడ ఫిర్కానుండి తాలూకాబోర్డుకు చెలికాని వెంకట ధర్మారావుగారికి కుమ్మరి సాంబయ్యకు జరిగిన పోటిలో రాజావారి భావమరది, కానేదారు, దివాను స్వయముగ వారిగ్రామములో వుండి, పిఠాపురం రాజావారి గ్రామములోనికి ధర్మరావుగారిని ఎందుకు అడుగు పెట్టనిచ్చినారని, యీ గ్రామము "మీ తాతగారిదాయని ధర్మరావుగారిని మీ రెందు కడుగలేదని యు" యీవూరికివచ్చిన గట్టిగా బుద్ధిచెప్పదని ప్రజలను హెచ్చరించిరి. పోలింగునరోజు ధర్మరావు గారికి ఓట్లుయిచ్చువారు పోలింగుకురాగా, వారిపైని యిదివరకే డిక్రీలైయున్న వారంట్లను ఆరోజు అములు జరిపించి పోలింగుస్టేషనువద్ద యిద్దరు ఓటర్లను అరస్టుచేయించి మరునటి దినము జామీనుమీద వదలివేయబడిరి. ధర్మారావుగారు ఆరు ఓట్లతో ఓడిపోయిరి. మరునటిదినమే ధర్మారావుగారి మీద ఋణదాతలు ముగ్గురిచేత 17 వేల రూపాయలకు దావాలు చేయించిరి.

ఈ కథయంతయు చూచిన, మహారాజావారికి ఎన్నికలలో ఎట్టిసంబంధము న్నదియు లేనిదియు తెలియుచున్నది. ఈ భగీరథ ప్రయత్నములన్నియు చూచిన జిల్లాబోర్డు అధ్యక్ష పదవి ప్రజాపక్షము వారికి సంక్రమింపకుండ చేయుటకును, జస్టిసు పార్టీ, జమీందారుల పార్టీ రెండు కలసి ప్రజాపక్షమును పూర్తిగా ఓడగొట్టుటకు రాజీలు జరుగుచున్నవి. ఈ ఫలితమును బట్టి, రాజ్యాంగశాసన సభా ఎన్నికలను తూర్పుగోదావరి జిల్లానుండి ఆరు స్థానములుండు ననియు, ఇంగ్లండులోవలె కౌంటీ (County) ఎన్నికలుండుననియు, ఆ ఆరు స్థానములు జమీందారీ పక్షమువారే ఆక్రమించుకొనవలెననియు, పన్నుగడలు పన్నుచున్నట్టు తెలియుచున్నది. భావి ఎట్లు పరిణమించునో చూడవలయు

ను. జమీందారీ రయితులారా! దైవానుగ్రహమువలన జిల్లాబోర్డు (తూర్పుగోదావరి) కు 52 స్థానములకు 30 స్థానములు జాతీయపక్షమువారి వశమైనవి. ఇతర జిల్లాలో కూడ జమీందార్లు చెప్పు మాటలకు గాని, చేయు కార్యములకుగాని సరకుచేయక పూర్తిగా జిల్లా తాలూకా బోర్డులను ప్రజా పక్షమువారి యధీనము చేయుదురని కోరుచున్నాను

ఇట్లు,
మార్ని వెంకటాద్రి.
జమీందారీ రయితు.

---

# ఎస్టేట్సు ల్యాండు ఆక్టు.

---

## రైతులబిల్లు ప్రవేశపెట్టబడుట.

### ప్రభుత్వపు బిల్లు అపుకొనుట.

(మాస్వంత విలేఖరి)

మద్రాసు—31-10-1932.

మద్రాసు శాసనసభ నేడు సమావేశమైనది. నేడు అనధికార దినముగుటచే ప్రశ్నలు, ఉత్తరములు, అయిన వెనుక అనధికార కార్యక్రమము కొంత నడిచెను. నేడు యింపార్టు లో యెస్టేట్సు బిల్లులు 8 చర్చకొరాబడి సెలెక్టు కమిటీలకు పంపబడినవి. యివిగాక 11 బిల్లులు నేడు ప్రవేశపెట్టబడినవి. ఇవి అయిన తర్వాత 4-30 గంటలకు తర్వాత యెస్టేట్సులాండుఆక్టు రైతులబిల్లు చలపాని సత్యనారాయణ చౌదరిగారు ప్రవేశపెట్టిరి. నెల్లూరుజిల్లా జమీందారీ రైతు సంఘ సభ్యులును, తరువాత ని జమీ రైతు సంఘ సభ్యులును మరి కొందరును గ్యాలరీల యందుండిరి. యీ బిల్లు చర్చనప్పుడు జమీందార్లందరు ముఖమునవ్వించిరి. బిల్లును ఎవ్వరును ఆక్షేపించనందున ప్రవేశపెట్టబడెను. ఇంతటితో నేటి కార్యక్రమము ముగిసెను. నేటి కార్యక్రమములోని కార్య విషయములు కేవల టైపు వ్రాయిడా చేయబడెను.

రైతుల బిల్లుగూర్చి యిప్పటి వరకు ఏమి చేసినారు? సత్యనారాయణ చౌదరిగారు తే 5 ది రాజీనామా యిస్తున్నారు గాన యీ బిల్లు మరి యొక రెండు కౌన్సిలులో చర్చకు వచ్చునప్పటికి ప్రవేశపెట్టిన సత్యనారాయణ చౌదరిగారుండరు గాన మరి యొకరు దీనిని నడుపుటకు వీలుండదుగాన యీ బిల్లు తమంతట నదియే నశించునని యు, కావున జమీందార్లు నేడు యెదురుకించ లేదనియు తెలియుచున్నది.

సత్యనారాయణ చౌదరిగారు తే 5 ది రాజీనామా నిచ్చి గుంటూరు పబ్లీకు ప్రాసిక్యూటరు పనిని స్వీకరించి తిరుగా రై యలెక్షనులో నెల్లూరు గారు అభ్యర్థిగా పోటీచేతురు. వీరె తప్పక గెలుతురని నమ్మకమున్నది. వీరు తిరుగా కౌన్సిలుకు వచ్చిన వెనుక యీ బిల్లును చర్చకు గొనివచ్చుటకు అనుమతి తిరుగా పొందవలసియుండును.

ప్రభుత్వ బిల్లు సెలెక్టు కమిటీనుండి రాబడినది గాని ఈ కౌన్సిలు యందే శాసనము చేతురని పదంతి మందెను. రాజ ప్రతినిధిగారి అంగీకారము రానందువలన కాలోలు ప్రస్తుతము ప్రభుత్వపుబిల్లు అపుకొనిరని తెలియుచున్నది.

జమీందార్లభిప్రాయము, రైతుల బిల్లును, ప్రభుత్వపు బిల్లును రెండు ఆపుచేయకేసి కొత్త ఎన్నికలు వచ్చిన వెనుక తాడేపన్నిను కొత్తకౌన్సిలుకే రానిమ్మని అభిప్రాయము పడినట్లు తెలియుచున్నది. నీటిపన్నుల విషయములో సెలెక్టుకమిటీవారు సవరణ చేసినప్పటికి అనగా జలాధారములు మరమ్మతుచేయునంతవరకు రైతులు కోరితే కలెక్టరు శిస్తు తగ్గించవచ్చును. అనుటవలన జమీందార్లకు కొంత ఉదాసీన పోతుందని కొందరనుచున్నారు. నేడు కౌన్సిలులో ప్రభుత్వపుబిల్లు ప్రవేశపెట్టి జమీందార్లు, రైతుపక్షమువారు, పోరాడితే రేపు లోకల్ బోర్డుల ఎలక్షన్లలో జమీందార్లకు గుండెనున్న వుంటుందేమో ననియు, ఇదిగాక నేడే తొందరపడి యీబిల్లు శాసనం చేయించుకొంటె, కొత్తకౌన్సిలులో రైతుప్రతినిధులు వచ్చి దాన్ని తిరగ చెప్పుతారు కదా! నేడుచేసిమాత్రం ఏమిలాభం, రైతుల్లో అనుమానం పోచ్చడం కంటెనని, జమీందార్లు ఆలోచించుతారంటారు. మరో కవనం చేయటం! జస్టీసుపక్షం నానాచిన్నభిన్నంగావుంటే యిప్పుడే యీబిల్లు ప్రవేశపెడితే తంజావూరి సభమాదిరి జమీందార్ల పక్షం చేరేవీరి, లోకమనుగాలకు లోనవుతారేమోనని ఆలోచించారంటారు కొందరు.

ఎటుతిరిగితేనేం, జమీందార్లు, ప్రభుత్వమువారు, రైతులు అపుకొని ప్రభుత్వ బిల్లు ప్రస్తుతం ఆపినారు. నేటికి రైతుల కోరవచ్చునుంది "వందా రాకో ఫలవ్యతి"

---

# ఎలక్షను గొడవలు.

---

(వెంకటగిరి విలేఖరి)

జయంపురంలోనున్న పోలింగుస్టేషను యూనియని శెట్టి గారూరు వెంకటస్వామిరెడ్డిగారి బంధువులుండే పాకపూడిలో పోలింగు పెట్టినారు. అయితే వెంకటస్వామి రెడ్డిగారుండే కోట్టూరు గ్రామంలో యెందుకు పెట్టలేదంటారేమో? ఆ గ్రామంలో వెంకటస్వామిరెడ్డిగారు గ్రామాధికారి నుండినను ఓట్లు రావని భయమొకటి. రైతునాయకులకు వీడిది యుండుచక్కరా సహాయము అవుతుందనే భయం మరియొకటి. అందుచేత కొలసలులేని పాకపూడిలో పోలింగు యేర్పాటు చేసినారు. పాకపూడి గ్రామ మునసబు అయిన పూడేటి వెంచెలరెడ్డిగారి ఇంటి కానుకొని ప్రక్కగా ఒక కొష్టాము వేయుచున్నారు. కొష్టాము వేయకముందే ఎలక్షను ఆఫీసరు యీనెల 25 తేదీ పూడేటి వెంచెలరెడ్డిగారి కొష్టాములో పోలింగు జరుగుతుందని ప్రకటించినారు. ఓట్లు జరుగకముందే గెలువబొయ్యే భ్యాలటుపెట్ట్లె చెప్పకూడదా ప్రకటిస్తారేమో?

* * *

ఇంకొక విచిత్రం ఎల్లకూరు రైలుస్టేషనుదగ్గర యుండే ఉప్పరపల్లె గ్రామాన్ని దాపూరుదగ్గర యుండే దగ్గరలో పోలింగులో చేర్చడం యెంత తమాషాగా వుందో చూడండి! ఉప్పరపల్లె గ్రామస్థులు నాలుగు పోలింగులు దాటిపోవాలె ఓటివ్వడానికి.

* * *

కాశీపూరు గ్రామ రైతులు 20 మందిని వెంకటగిరి పోలింగులో చేర్చి మిగిలినవారిని దగ్గరలో చేర్చారు.

---

జమీందారీ రైతు.

శనివారము.

౧౨—౧౧—౩౭.

# ఎన్నికలు-రైతుబాధ్యత.

---

ఎన్నికలు సమీపించుచున్నవి. నవంబరు నెల 14 వ నామినేషనులు, డిసెంబరు నెల 12 వ ఎన్నికలు. రైతులకు పరీక్షా సమయమాసన్నమైనది. అమాయ జమీందార్లు తమ పూర్తిబలము నుపయోగించి తమ పక్షము గెలుపొందించుకొనుటకు జూచుచున్నారు. వారికి ధనబలమేగాక అధికారబలము గూడ చేరియుండు సంపూర్ణముగానున్నది. సామ, దాన, భేద, దండోపాయములన్నియు సాగింపబడును. ఈ అగ్ని పరీక్షలయందు గెలుపుగొనుటకు రైతు సంసిద్ధుడు కావలెను. జమీందారుకు, రైతుకు, పూర్తి పోరాటకాలము ముందు రానున్నది. స్వాతంత్ర్యము లభించిన వెనుక గూడ కొంతకాలము జమీందార్లతో పోరాటము తప్పదు. వందలాది సంవత్సరములు రైతును, జమీందారు కాలిక్రింద అణగద్రొక్కి అతనిని పీల్చి పిప్పిచేసి ఏమాత్రము తలయెత్తుటకు శక్తిలేని శవాకారునిగ చేసియున్నారు. ఎముకలు టకును శక్తి లేదు. పొచ్చుకేస్తు లొకవంక, కోర్టు ఖర్చులొకవంక, జమీందారుద్యోగుల లంచపు దోపిడి యొకవంక, జాలిలేని జమీందార్ల పీడలొకవంక, తల మొల లేని అనేపూర్తిపు మస్తేట్లు యొకవంక, తీపిలు అనుభవనము లేని రివిన్యూ కోర్టులొకవంక రైతును కల్యాణ కష్టపరిగ చేసినవి.

రైతు వల్లనే ప్రపంచ మానవులెల్లరు బ్రతుకుచున్నారు. దర్జీకి సూది మొదలు లేక రైతు వద్ద సరకులు కొని అచేతికి చేతికి మార్చు వర్తకులు భోగభాగ్యముల నోలలాడుచున్నారు. చదువుకొనుటకప్పుడు బడిజీతములు కట్టలేక నానా బాధలనుభవించి నకిలీ వృత్తిలో ప్రవేశించి, దుక్కలకాట్లాట పెట్టుకొను అజ్ఞానాధికారులగు రైతుల వల్లనే దివ్య సౌధములు గట్టి, మంచిపలుకుబడి సంపాదించి భోగభాగ్యముల దేలియాడుచున్నారు. ఇట్లే యితర వృత్తుల వారందరు రైతు వల్లనే సుఖజీవనము గడుపుకొనుచు, మంచి పరపతి గలిగియున్నారు. కాని నిర్భాగ్యుడగు నేటి రైతు, ఏ భోగభాగ్యాలులేక శాసనసభయందుగాని, యితర చోట్లగాని, యేపలుకుబడిలేక, పరపతి యాత్తగాలేక, తనుచే శిథి చునాడు సైతము జాపు నివాదరణములో నైకృష్ణాయని చేతులుముడుచుకొని కూర్చొనియున్నాడు.

స్వాతంత్ర్యరణకాంతులు లండను నగరమునుండి స్టీమరు ప్రయాణము చేయుటకు సిద్ధముగనున్న యీదినములలో సయితము రైతు నిద్రించిన గతియేమున్నది? ఎవరికొరకీ స్వాతంత్ర్య సంపాదన? ఇదివరకే కొంత పలుకుపడి, పరపతి, విద్య, ఆరోగ్యముగల జాతులకే స్వాతంత్ర్య సంపాదన తెలకిరించాలు చేయజాలదు. ఏమన, నేటిరయితువలెగాక వారు కడుపునిండ తినుటకు తిండియు, ఒంటినిండ గుడ్డయు గలిగియున్నారు. రయితు సోదరులో, యీనాటికి దూరస్థులయి సకలబాధలననుభవించుచున్నారు. కావున రాగలస్వాతంత్ర్యము రయితుభాగ్యోదయమునకే యని యూహింపుడు. కావున నేటి రయితుకర్తవ్యమేమి? వెంటనే నిద్రనుండి మేల్కొని రవరుగల కోట్లకొలది వృత్తిబంధువుల సఖ్యవంతులుగ చేసుకొని, వ్యవసాయవృత్తియే మెరుగని విదేశీయులు నేడు ప్రపంచమంతయు అబ్బురపడునట్లు కేయు నూతన మార్గముల నన్వేషించి, కార్యోన్ముఖుడవయినచో నీకుమెరుగులేదుసుమా! నీవు వెంటనే రయితుసంఘముల నెలకొల్పవలెను. రయితు బాధ్యత తెలుసుకొనవలెను. శీర్షకుటీరముల దీర్ఘ నిద్రాముద్రితులగు రయితు సోదరుల కెల్ల నచ్చ చెప్పవలెను. వీరందరు కలబలుకుకొన్న రాగలయుగమువ మీకసాధ్యమగునది లేదు. యూనియన్ పంచాయతులు, తాలూకాబోర్డులు, జిల్లాబోర్డులు, శాసనసభలు నీహస్తగతము సరింపుకొనుము. అప్పుడుగదా నీసంఘమునకు విద్యాదానము చేయగలవు, వ్యవసాయవృత్తిని పెంపొందించగలవు, గోష్ఠభూముల సంపాదింపగలవు, పసుసంతతి వృద్ధి పరుపగలవు, పరపతి సంపాదింపగలవు, పలుకుబడి సంపాదింపగలవు, జమీందారీకాలిక్రిందనుండి బ్రతుకవుడాయని వెలిబడగలవు.

యిందుకు ప్రథమ పరీక్ష యెల్లుండి నుండియే ప్రారంభము కాబోవుచున్నది. తాలూకాబోర్డు, జిల్లాబోర్డు, ఎన్నికలలో నీజమీందారీ రయితు సంఘమువారు నిలబెట్టిన అభ్యర్థులకే నీఓట్లనిమ్ము. నిన్ను జమీందారులు సర్వనిర్బంధముల పాలుచేయుదురు. డిక్రీల నములు పరుతురనియు, కంచెలకు పసువుల రానివ్వమనియు, ముజకాలనివ్వమనియు, నీటివసతుల రిపేర్లుచేయమనియు, అడవులనుండి మామూలుగ తెచ్చుకొనుకట్టె, కంపల తెచ్చుకొనివ్వమనియు, అధికారజులుము చూపెదమనియు, బెదరించవచ్చును. యివన్నియు తాత్కాలికములు. ఇట్టివాటికి శాశ్వత లాభముల విడనాడవలదు. పై బాధలన్నిటిని తీర్చుకొనుటకు మనకు శాసనసభకలదు. జమీందారు కొన్నినిర్బంధముల పాల్జేసిన నొక్కసంవత్సర కాలముకంటె జాస్తి కాలము చేయజాలడు. కొత్తకొన్నిలకు నీప్రతినిధులనంప గలిగిన వారుసిక్షముల

## కంట్రాక్టుదార్లు లోకల్ బోర్డులకు నిల్వరాదు.

ప్రభుత్వమువారి నిర్ణయము.

హైకోర్టువారు ధ్రువపరచుట.

గౌరవనీయులగు జస్టిసు బర్న్సుగారు తే 25-10-32 దిన యిచ్చిన తీర్పు.

నార్తు ఆర్కాటు జిల్లాలో పోలూరు సర్కిలునకు టి. వి. కేశవ రెడ్డిగారును, వి. ఆర్. విశ్వనాథ అయ్యరుగారును పోటీచేసిరి. నామినేషను లో జ న ఆ గ స్టు తే 29 ది రెడ్డిగారి నామినేషనును గురించి విశ్వనాథఅయ్యరుగారు ఆక్షేపించిరి. రెడ్డిగారు జిల్లాబోర్డులో ఒక అములులోనున్న కంట్రాక్టు కలిగి వున్నవాడనియు అందుచే లోకల్ బోర్డు చట్టము 55 సెక్షనుక్రింద నామినేషనునకు అనర్హులనియు ఆక్షేపించెను. రెడ్డిగారును తానుముందుగనే కంట్రాక్టును మరొకరికి ట్రాన్సుఫరుచేసి యుండుటచే తాను అర్హుడనేనని వాదించెను. ఎలక్షనుఆఫీసరువారుఆక్షేపణను త్రోసివేసిరి. రెడ్డిగారి నామినేషను అంగీకరించిరి. అంత విశ్వనాథఅయ్యరుగారు లోకల్ బోర్డు ఆక్టు 38 సెక్షనుక్రిందను, ఎలక్షను చట్టముల 35 వ నిబంధన క్రిందను గవర్నమెంటువారికి అపీలుచేసుకొని రెడ్డిగారిపేరు తొలగించవలసినదిగా కోరెను. గవర్నమెంటువారు రెడ్డిగారిపేరు తొలగించవలసినదిగా ఎలక్షన్ ఆఫీసరువారికి వుత్తర్వు చేసిరి.

రెడ్డిగారు హైకోర్టులో పిటీషన్ దాఖలుచేసి ఎలక్షన్ ఆఫీసరువారు తన పేరును మరల చేర్చవలసినదిగా వుత్తర్వు దయచేయవలయునని కోరిరి. ఎలక్షన్ ఆఫీసరువారు రెడ్డిగారి నామినేషనును తొలగించుట గవర్నమెంటువారి వుత్తర్వు మేరకు జరిగెననియు, గవర్నమెంటువారి వుత్తర్వులలో హైకోర్టువారు జోక్యము కలుగజేసుకొనుటకు వీలులేదనియు న్యాయమూర్తులు తీర్పుచెప్పి ఖర్చులతోసహా డిక్రీ నిచ్చిరి.

---

న్నియు తీర్పరు. కానసిప్పు అధంయిన్యపడే స్వార్థపరులగు జమీందారు పక్షమువారు చేయుకుట్రలకు లోబడక, రయితుపక్షమును గెలిపింపుడు. నేడులోకల్ బోర్డులలో రయితు పక్షముగెలిచిన, రేపుశాసనసభను అవలీలగ జయింపగలరు. లేనిచో గత ఎన్నికలమాదిరి సర్వకష్టముల ననుభవించవలసిన వారవగుదురు. కాన రైతుబిడ్డా! పౌరుషవంతుడవై నీపక్షమును గెలిపించుకొనవా?

---

## వెంకటగిరి జమీందారి రైతు సంఘము.

కమిటీ మీటింగు.

వెంకటగిరి ఎస్టేటు రైతుల సంఘముయొక్క సమావేశము తే 13—11—32 ది భానువాసరము సాయంత్రము 4 గంటలకు దరిశి గ్రామమందు జరుగును. అందు ఈ క్రింద ఆవసర చర్చలను గురించి చర్చింపబడును. గాన సభ్యులెల్లరును తప్పక దయచేయవలెను.

చర్చనీయాంశములు.

(1) జమీందారీ గ్రామోద్యోగులను కర్ణిం మునసబుగాను గవర్నమెంటువారు అవలంభించుచున్న వైఖరి అన్యాయమైనదనియు మేము యెన్నున్నా, అందుకు అవలంబించవలసిన ప్రతిక్రియను గురించిన్ని:—

(2) అప్పులకుసంబంధించిన వడ్డీ రేటును క్రింద పన్నులకు గాను గవర్నమెంటువారిచే మద్రాసు శాసనసభలో ప్రవేశపెట్టబడియున్న నెం 21/32 వ బిల్లును గురించిన్ని:—

ఇడమకంటి వెంకటస్వామిరెడ్డి
కార్యదర్శి.

---

## ఎస్టేటువారు తిరుగా రైతులపై అపవాదములు ప్రారంభించుట.

వెంకటగిరి తాలూకాబోర్డు, జిల్లాబోర్డు, ఎలెక్షన్‌లలో రైతులపక్షమున సదరు బోర్డులకు అభ్యర్థులను నిలుపదలచుకొని ఓట్ల ప్రచారమునకు ఈ మధ్య వెంకటగిరి తాలూకాలో కొన్ని గ్రామాదులు తిరిగితిమి. మేముతిరిగిన గ్రామాదులలో కొన్నిటికి మారుపోటీగా లోకల్ బోర్డులకు నిలువదలచిన జమీందారుపక్షపు కొందరు అభ్యర్థులును, మరి కొందరును, ఆ ఆపత్రికలలో మేము కొన్ని శిస్తుల నిరాకరణము, కంచెల నిరాకరణము, రైతులకు బోధించుచున్నట్లు స్టేటుమెంట్లు నివ్వమని కొందరి రైతులనడిగిరట. వారు "అట్టి ప్రచారము వారు చేయలేదు ఓట్లనివ్వమని మాత్రమడిగిరిగాన వారిపై అబద్ధపు సంగతుల వ్రాసియివ్వజాల" మని చెప్పిరట. ఈవిషయములు మాకు నిన్న నేడు తెలియుచున్నవి. ఈ సంగతులు చూడగా ఎస్టేటువారు మా ఓట్ల ప్రచారమును అరికట్టుటకు మాకు అభ్యంతరములు కల్పించుటకు చేయుచున్న ప్రయత్నముగాని అనుమానించుచున్నాము. ఇట్టి ప్రచారమును మేమెప్పుడు చేయలేదనియు, ఇకముందును చేయమనియు, కావున అధికారులు ఇట్టి దుష్ప్రచారముల నమ్మకలదనియు కోరుచున్నాము. ఇట్లు,

(Sd.) వెల్లూరు గోవిందరెడ్డి.
,, జూపల్లి రామకృష్ణరావు.
,, కాపరం చెంచురెడ్డి.
,, పుట్టంరెడ్డి రామకృష్ణారెడ్డి.
,, కోలా నరసింహనాయుడు.
,, మాదమాల వేములరెడ్డి.

7—11—32.

---

## పిఠాపురము ఎస్టేటులో భూమిశిస్తు రు 11 లక్షల 600 లు కట్టు.

పిఠాపురం ఎస్టేటుకు సంబంధించిన పొన్నూరు కోట గ్రామములో వరుసగా నాలుగు సంవత్సరములనుండి కొవ్వూరు చెరువు క్రింద పొడుగులో రు 11 ల క్షలు బాకీయున్నవి. ఇప్పటికి తొలుత రు 600 లు చెల్లించుచున్నారు. ఇంతకు మించిన పిఠాపురం ఎస్టేటులో మరేదియును లేదు.

(పిఠాపురం విలేఖరి.)

## మా వెంకటగిరి జాబు.

(ప్రత్యేకవిలేఖరి.)

వెంకటగిరి యెస్టేటువారు కంచెల విషయమై కొన్ని షరత్తులు నిర్ణయించి నోటీసులు పల్లెలకు పంపుచున్నారు. తే 15 ది వాటిలో రయితులు కంచె దరఖాస్తులు పెట్టి సగము మొత్తము కట్టవలెనని గ్రామాధికారుల ద్వారా గ్రామాలలో ప్రచారము చేయుచున్నారు. వారితోటి బాలాయపల్లె సబ్ ఇన్ స్పెక్టరుగారును మోపూరు వగైరా పల్లెలకు వచ్చి రయితులను చాలా భయపెట్టుచు బెదిరించుచున్నారు. రిజర్వు పోలీసులను, వగైరాలను తెచ్చి తిరుగా గ్రామాలలో పెట్టెదమని సామాన్య జనమును భయపెట్టుచున్నారు.

మోపూరు వగైరా పల్లెలవారు ఇచ్చు నోటీసులను తే 9 ది నుండి అన్నిగ్రామాలకు పంపుచున్నారు. ఈ నోటీసులలో రయితులందరును లేకుండ కంచెలు తీసుకోవలసినది. అను షరతులు కొన్ని కలవు. మోపూరు వగైరా 8 పల్లెలవారును కంచెదరఖాస్తులు పెట్టినట్లు తెలియుచున్నది.

[illegible] అసంతుష్టి కలిగియున్నారు. కాని కంచెలు తీసుకొనకుండుట మొదలగు వ్యక్తికేక ప్రచారము చేయుటలేదని రయితులు చెప్పుచున్నారు. అందుకు నిదర్శనముగా పోయినన్ని కంచెలు తీసుకున్నామని ప్రకటిస్తున్నారు.

యెస్టేటువారు కంచెలవిషయములో ఇట్లు ప్రచారం చేయుచున్నట్టున్నా, ఎలక్షన్ అయ్యేవరకు పోలీసు నిర్బంధములు కొనసాగించుటకు యుక్తులు పన్నుచున్నట్టున్నా తెలియుచున్నది.

## తిరుగా పోలీసు కాపలా.

వెంకటగిరి యిలాకా మోపూరు వగైరా 8 పల్లెలమీద ఇదివరకున్న పోలీసు నిర్బంధము లన్నియు ఆగష్టు 1 తేదిన తీసివేసిరి. కాని, ఏలనో తిరుగా ఒక సబ్ ఇన్ స్పెక్టరు గారిని స్పెషలు డ్యూటీగా నిర్ణయించినట్లు తెలియుచున్నది.

——(o)——

## వెంకటగిరి తాలూకాబోర్డు అధికారదుర్వినియోగము.

అన్నమువండిపెట్టనందుకు ఉపాధ్యాయునికిశిక్ష.

వెంబులూరు పిర్కా-యేస్టేటు రివిన్యూ ఇన్ స్పెక్టరు శ్రీ. వీరభద్రయ్యగారు గతనెల 16-వ తేదినాడు తేన్పులపల్లెకు వచ్చినారు. ఆగ్రామతాలూకాబోర్డు ఉపాధ్యాయుడు కురవి బలరామయ్యను అన్నమువండిపెట్టమనియు, వేడినీళ్లుకాచియిమ్మనియు కోరినాడు. ఉపాధ్యాయుడు అనారోగ్యముగానున్నందున వంటచేసిపెట్టననెను. అంతటరివిన్యూ ఇన్ స్పెక్టరువారు ఉపాధ్యాయుడిని ట్రాన్సుఫరు చేయిస్తానని బెదరించిపోయినాడు.

గతనెల 7-వ తేదినాడు ఉపాధ్యాయుడికి శ్రీహరికోటకు (తప్పుచేసినవారిని ట్రాన్సుఫరుచేసే [illegible] దీవిగడ్డ) మార్చినట్లు తాకీదు తాలూకాబోర్డునుండి రాబడినది.

ఈ ఉపాధ్యాయుడే గతసంవత్సరం కమ్మపల్లె స్కూలులోనుండగా యెస్టేటు రేంజరుగారువచ్చిరి. స్కూలుకాలీచేసి రేంజరుగారికి బసకివ్వమనిరి. ఒకరాత్రి ఒక అపస్మారకం జరిగినది. ఆకారణముతో వైదికుడయిన ఉపాధ్యాయునికిన్నీ రేంజరుకు కలహముజరిగెను. ఆవిరోధముతో రేంజరుగారు తనమామగారయిన తాలూకాబోర్డు వైస్ ప్రెసిడెంటుగారితోచెప్పి ఈ ఉపాధ్యాయుడిని అప్పుడుగూడ శ్రీహరికోటకు మార్పించిరి.

ఇట్టి విషయములను తాలూకాబోర్డు ప్రెసిడెంటుగారు గమనించవలెనని కోరుచున్నాను.

మాదమాలవేమారెడ్డి.

## నగరిపిల్లకాయల దౌష్ట్యములు.

వెంకటగిరి మహారాజాగారి రెండవ రాజకుమారుల ఖిద్మత సౌకరియగు పాపానాయుడుగారి శివరామయ్యకు పారహోలుగ్రామంలో భూములున్నవి. ఆభూములకు శిద్ధవరంగ్రామ గొల్లలందరు ఉచితముగా మందకట్ట వలసినట్లు ఆజ్ఞచేసెను. వారికుండు అధికారము తెలియని అమాయికులగు గొల్లలువారి ఆజ్ఞను తిరస్కరించిరి. అంతట పారెస్టు ఉద్యోగుల కందరికి కట్టుదిట్టములుచేసి ఈ గొల్లల, గొర్లగాని, మేకలుగాని యెక్కడనున్నను దొడ్డి గొట్ట వలసినట్లు వుత్తరువు చేసిరి. అడవి నౌకరు వీరిమాటను జవదాటుటకు వీలులేదు. ఈ శివరామయ్యగారికి నె 1-కి రు 2 లు జీతము ఉండవచ్చును. వీరిని జూచిన దివానంతటివారు సైతము భయపడకతప్పదు.

ఈ సందర్భములో అడవి ఉద్యోగులు ఈ గొల్లలను నిర్బంధపెట్టుచున్నట్లు ఉన్నది. గాన రెండవ రాజకుమారుల వారు తన క్రింది తాబేదారు అక్రమాలను మాన్పించ వలసినదిగా కోరుచున్నాను.

"పారహోలు రయితు".

## వెంకటగిరి సర్కిల్ ఇన్ స్పెక్టరుమార్పు.

ఈ మధ్యనే మహీపాలసింగుగారిని వెంకటగిరి సర్కిల్కు నియమించిరి. కాని వారిని యిచ్చట నుండి మార్చినట్లు తెలియుచున్నది. వీరు నిష్పక్షపాతులని ప్రతీతి. ఇట్టివారిని మార్చుటవలన రైతులు సందేహించుచున్నారు.

"వెంకటగిరి విలేఖరి"

# వెంకటగిరి రాజాగారి యున్నతపాఠశాల.

(ఒక విలేఖరి)

ఆంధ్ర భాషాబోధనాక్రమము

నాకు మధ్యాహ్నము భోజనమైన పిదప తీరిక యుండుటచే మాయూరిలో నున్న పాఠశాలలను చూడవలెననుకొంటిని. కొన్ని దినములు వెళ్ళక పోయినను, మా పిల్లవాని కొరకు, వానికి చెప్పబడు పాఠములెట్టివి, వానిని బోధించువారెట్టివారని తెలిసికొనవలెనని. ఈ యుద్దేశముతో పాఠశాలలో నున్నప్పుడే, కొన్ని నిమిషములలో పాఠశాలయొక్క ఆవరణ లోపల ప్రవేశించు భాగ్యమును పొందితిని. ప్రస్తుతము పాఠశాల వారికి తీరికయుండక, గదుల ద్వారా వానిని విచారించు ప్రయత్నములో నున్నప్పుడు, ఎక్కడో లోపల గంభీరముగ మాటలాడు చున్నట్లు వినిపించినది. సహజాసక్తితో కిటికీ దగ్గరగా నిలుచుండి తొంగిచూచితిని. అచ్చట ఉపాధ్యాయుడొకడు తెలుగు పండితులవలె కనిపించెను. వారి వృత్తులని వారియాకారము చెప్పకయే తెలిపెను. తలకట్టు గావించి తనిసము రెండుమాసము లైనట్లుండెను. ముఖవర్చస్సు యతిభయంకరముగనుండెను. గొప్ప పండితులని తలచి సాదరముగ వారి సంభాషణ వినుచుంటిని. వారి ధోరణియు విశేషముగనుండెను. సుకుమారమైన భాష యొక్క సుగుణము పరిమాణముగ నుండెను. నేనచ్చటుండిన కాలములో (వారి) యుపన్యాసము వినిన విద్యార్థులు పడిన కష్టము నిక్కముగ కాంచితిని. వారిసంభాషణ యిట్లు జరిగెను.

ఎదుట నొకపిల్లవాడు నిలబడి చదువుచుండెను.

విద్యార్థి:—నానక్కడనుండి వైరాగ్యముగా వెళ్ళి కాయకష్టము అన్యకామినులకు

ఉపాధ్యాయుడు:—ఒరే! ఎందుకురా అక్కడ తప్పు చేస్తున్నావు? stupid! వైరాగ్యము వాళ్ళు యిలాగా చేస్తే నీవు? You appear so. Your father is alright I suppose. అసలు 'కామి నులు' అని యుండవలెను. మీ పలకలో మని "కామి" తీసివేసి "అన్య" యని వేశారు. ఏమిరా! ఈ కాలపుపిల్లవాళ్ళు కన్నీ తెలియ నట్లు—అన్నీ వెధవ చేష్టలు వాళ్ళవి.

(అన్ని వైపులనుండి ముసిముసి నవ్వులు నవ్వెదరు.)

ఆ! Let us go on

వి:—భోగ భాగ్యములయ్యెడు చూచిన సంతోషము బాలురు మనస్సుకు రాజ్యవలెనంటో లే.

ఉ:—చూచిన సంతోషము బాలురు వికసించిన సంతోషమునకు పుష్పములయొక్క—బాగు, మనస్సుకు రాజ్యవలెను కోరిక—కొమ్మకొమ్మకు, భోగ భాగ్యము—అనుభవము నకు దిక్కు—నిధి, అయ్యెడు—అయ్యెను.

ఒరే! సుబ్బరాయుడూ! క్లాసుకు వచ్చినప్పటినుంచి పక్కవాడితో మాట్లాడ దేమే వా!

I think you are married and most probably you may also be a father, who knows—

(ఇద్దరు విద్యార్థులు పుస్తకముల చాటున క్రిందికొంగి, నవ్వుచుండుటను పెద్దపంతులుగారు చూచి బయటికి వచ్చిరి. ఒకనిమిష మూర్ఛపోయినట్లుండి, తల్లడిల్లుచు నంటికి జారుదురు.)

You have to note a point here. It is not because Pravarakhya could not s—but because he did not like to s—

(కొందరు బాలురు ఒకరిమొగములను ఒకరు చూచి చిరునవ్వు నవ్వెదరు. వెనుక బెంచీలవారు రమణమున గొలి బిగ్గరగ నవ్వెదరు. ఒకరిద్దరు వాచి క్యధనము నడిగిరి 'ఏమిమాటలండీ క్లాసులో' యనెదరు.)

That's alright. I know it. That is what every one does. You are not the persons to correct me. (అని తలపాగదీసి బల్లమీద పెట్టి బట్టతలను గోక్కొనును. తక్షణమే బిగ్గరగా నాకలించును. పైనుండి కొన్ని వెండ్రుకలుండిన గాని ఎగిరిపోవును.)

ఆ! కానివ్వండి—

(అప్పుడే సేవకుడొకడు బహుశ 18 సంవత్సరములవాడు మలినవస్త్రధారి వేగముగా ఒకనోటు పుస్తకమును సంతకము నిమిత్తముగా బోలు చేతనుంచుకొని ప్రవేశించును.)

ఉ:—ఏరా Fool! ఏమో తెచ్చావే! (అనుచు పైకెత్తిలోనున్న సులోచనముల కళ్ళకు పెట్టుకొని పుస్తకమును జూచి కించిదాగ్రహపూరితుడై) ఒరే ఏడి యాలితాదు తేక! ఒక నిమిషము కదురుగ కూర్చొనివ్వవే! ఏడ్చినట్లుంది యీమధ్యము—సరే—ఎక్కడా అక్కడ—ఒక Fountain pen ఇవ్వండి (ఒకయూటుకలము తీసికొని విదలించి సంతకముచేయును. ఈ సందర్భమున ఒకరిద్దరు విద్యార్థులు ఇంటికి జారుదురు.)

సేవ:—(పుస్తకమును తీసికొని) స్వామీ సెలవు తీసుకొంటు. (అని పోవనుద్యమించును.)

ఉ:—ఏరా! సంగతి?

సే:—ఏమి లేదండి.

ఉ:—మళ్ళీ వెళ్లి ప్రయత్నాలేమి చేయకే—ఈసారి ఇంకొకడికి నమస్కరించుకొని నేడానికి.

సే:—(సిగ్గుతో నవ్వుచు) లేదండీ ఏమైనా తమ కంటె మహాప్రభువులు నామీద దయయుంచి దండాలిస్తే పెళ్లిచేసుకొని మీరన్నట్టే చేస్తానండీ (బాలురు గొల్లున నవ్వుదురు.)

ఉ:—(కుంటిగున్డై) ఒరే వెధవా! ఇకపో! అధిక ప్రసంగి! (సేవకుడు వెళ్ళును)

సరే! ఎవడిదగ్గరుండిరా చిప్పవాడి? కష్టానికి నాదెవ్వడు లేనా ఈక్లాసులో—ఉంటే సిగ్గుతో—ఎంతుంది ఇంకా?

ఒక. వి:—20 నిమిషాలున్నాయి, సార్.

ఉ:—ఆ, ఆ, Let us go on

వి:—(మున్పటి నిమిషములుగా నిలబడి చదువుటచే, కాళ్ళు దులుపుకొనుచు, కించి ద్గాభాసముతో) యౌవనమందు యజ్ఞయు ధనాఢ్యుడునై కాముక(శ్రే

ఉ:—ఉత్పలమాల పాదమునకు 20 యక్షరములు. ఒకటిటికానికి 10 వరానికి యతి. యాజ్యక—యజ్ఞయుక్త= యజ్ఞము చేయువాడును ధనాఢ్యుడును= ధనవంతుడును. కమనీయ=కోరదగిన

ఒరే! నువ్వే! మాలవెధవ! నోర్ముయిడం ఏంపనిరా! ఏమిని చేరు?

ఆవి:—సుబ్బరాయుడు.

ఉ:—ఇంటిపేరు.

వి:—చిక్కాలా

ఉ:—I see తుమ్మగుంటవాళ్ళా - సరే, మొత్తము ఆ పక్కవాళ్ళా?

వి:—అవును. సార్.

ఉ:—Don't do such dirty things (కొంతము కొంచెము సన్నకేసి) ఈ కాలములో ఈపాపిష్టులు చేయని పనిలేదు. కాముక—కమనీయ=కోరదగిన కాముకశ్రీ= కరుగాలపు సంపదయొక్క విధిక=నీతితో

(కలుగుడు విద్యార్థులు చప్పుడుచేయకలేచి, బయటికివెళ్ళి, కొద్దిసేపు అందరికి వినవచ్చునట్లు యుమ్మివేయుదురు. లోపలివారు కనుపైగకేయగా, మనోరంజకమైనట్లుమీగా మాటలు వెళ్ళుదురు. పాఠము జరుగుచునే యుండును.

ఒక వి:—సార్! సుబ్రహ్మణ్యము, రామగోపాలు వాళ్ళువెళ్ళిపోతున్నారు సార్.

ఉ:—ఒరే వెధవా! why do you dis turb me? Do you want to taste?

వి:—"బాయిస్" చెప్పకుండా యింటికి వెళ్తున్నారు, సార్.

ఈ:—చెప్పనీ చెప్పనీ— ఇష్టముంటే వాళ్ళుంటారు- లేకపోతే వెళ్ళుతారు. ఇదేమన్యాయం? మాట్లాడుతున్నావు! తర్వాత.

అ:—దేనిమీద దేనగను లెక్ = పార్వతి పరమేశ్వరులకలె (అప్పుడు నలుగురు విద్యార్థులు, లాబొరేటరినుండి మాటలాడుచువచ్చి, ఆను గదిలో లోనికివెళ్ళి చివర బెంచీలమీద కూర్చుందురు.)

ఓరే! ఎవర్రా మీరు?

విద్యార్థులొకాయన:—లాబొరేటరిలో పనిఅయిపోయింది. హెడ్మాస్టరుగారు ఇంటికిపోతే వస్తాను. అందుచేత యిక్కడ కూర్చొన్నాము.

ఈ:—This is not a waiting room. Get out all of you ............ I am addressing you-walk out పనిఅయిపోతె, ఏమిచేయవలెనోనని అయిన నే పోయి అడగండి (బాలుర ఇష్టములేక మెల్లగా ఒకరొకరు బయటకి వెళ్ళుదురు.) తర్వాత. అ! ఇంటిరోగ్నేషన్=ఇంటిపనులు జక్కచేయుచుండగా, కాపురముచేయువానికి- వాడు కాపురముచేయుచుండెను

(అక్షణము మిగతావిద్యార్థులు పెంచిన రెండు నేనరుడు లోనికివెళ్ళి, దూరముగా నిలుచుండి)

నే:—రిజిష్టరు, దస్త్రరు.

ఈ:—రిజిష్టరికిన్- దస్త్రరిక్కడరా- ఒరే Man-eater! ముఖ్య! stupid! త్వరగాయిచ్చి వానిని పంపరాదు! ఒరే! ఒక్కమాట! ఇం కెన్ని నిమిషాలున్నాయి?

నే:—పదినిమిషాలండి (అనుచు, వస్తువ్యయమునగొని వేగముగా వెళ్ళును. ఈసంభాషణా సందర్భమున మరికొందరు వెళ్ళుదురు, ఇంచుమించుగా మొత్తముబాలురలో మూడవభాగమిప్పుడుందురు.)

ఈ:—ఇంకా పదినిమిషాలా! ముగిస్తామంటే కొండంతేదే! కానివ్వండి

ఒక. వి:—సార్! సైనిక్యములో వేదను వేంకటాద్రియనాస్త్రీలవారిది కొంకణకధముగా—

ఈ:—Sit down! I don't care what others say. అయిన నీమికెలుసు- పాందిగ్గుకూర్చుక అఘోరించండి—

అవూనైనా ఉండరా! ఒక్కటొకై నా అబ్బాసమానమవుతు అందాన్ని చెప్పక వదిలించలేదు.

ఇంకొక వి:—సార్! ఆయన మావ్యాకరణములో పుటకు 16 తప్పులు కనిపెట్టినారంటారే

ఈ:—ఒరే అల్లకెళ్ళా! ఆయన పుస్తకాల్లో ప్రతిదీ 50 తప్పులు నేను కనిపెట్టగలను

కూర్చొ మళ్ళీ Disturb చేయకన్నం. (బాలుడు కూర్చొనును.) తరువాత ఒరే! అరిస్టువాడిన వాడెవరా.

ఆ వి:—ఇంకా రెండు నిమిషాలున్నాయి సార్.

ఈ:—సరే; ఇవాళికి ఇక్కడికి నిలుపుతాము. (కుర్చీన యూరుక లేవనును. బాలురతో గుసగుసలు. పుస్తకముల సమర్చుకొనుచుందురు. గంటకొట్టును. బాలురు వెళ్లుదురు. పండితులు మాత్రమక్కడ యున్నతాసీనులై యుందురు.)

కీర్తిశేషులైన కర్తాప్రభృతుల నిట్లు పరిహరించుట: తెలుగువారు వారివరాయని మావిల్లవారు కనిపించగానే యనుమగా నాదు పాఠశాల ప్రధానాంధ్రోపాధ్యాయులని వింటిని. నామభేయమును విన్నంతమాత్రముననే శాంతిత్రయాద్యనేకోత్కృష్టకావ్యములకు విపుల టీకా తాత్పర్యములు లిఖించినట్టియు, కమారము మధ్యకళాప్రపంచపాధ్యాయులుగ నుండునట్టియు, "కులపతి" యనుబిరుదమున కెంతయు తగినట్టియు యామైన్నవ శ్రేష్ఠమా, ఆవ్యాఖ్యాకృచ్చక్రవర్తియా మీరు అనితలంచి, ఒకింతమొక నేవు యుతాత్కర్త్కన్యత్నకై నయితిని.

---

# ఎలెక్షన్ ఆఫీసరు అక్రమం.

---

సూళ్లూరుపేట యూనియన్‌లో లిస్టులో చేర్చకుండా తప్పిపోయినబాపు 147 ఓటర్లు తేముచెర్చుకొమ్మని అక్షేపణాకాలములో పల తెలిపిరి. ఎలెక్షన్ ఆఫీసరుగారిని ముందుగానే అడిగి వారిచెప్పినప్రకారం సవరణల చేసి దాఖలుచేసిరి. అక్షేపణారు ఓటర్లు వకీలును నైతముఏర్పాటుచేసిరి. నారింటిదానాను అంగీకరించినానుని చెప్పిరి. ఓటరువెళ్ళిపోయిరి. 10 తేది ప్రకటించిన లిస్టులో చూడగా 127 ఓటర్లపేర్లు అంతరాయమైనవి. మాం భట్టు గ్రామము నుండి చేర్చిన పేర్లన్నియుగూడ తొలగించబడినవి. ఇవి జిల్లాబోర్డుకు నిలువనున్న అభ్యర్థి వెంకటనారాయణరెడ్డిగారికి సంబంధించినవి.

వీరికి పోటీగా నిలువనున్న వేనాటి పిచ్చిరెడ్డిగారియిలాకా వేనాడుసర్కిల్‌లో క్రొత్తగాచేర్చిన ఓటర్లు సుమారు 500మాత్రము చేర్చబడినవి. ఇవి దాఖలా ఖాస్తీలాలేని కొళ్ళు. సూళ్లూరుపేటలో క్రొత్తవేసినవి యింటిపన్నులు చెల్లించి రశీదు పొందియుండిన ఓటర్లు.

విమర్శనపాఠకులే చేసికొందురుగాక "తప్పిపోయిన ఓటర్లు"

---

# సిద్దాగుంటలో జాపల్లివారి అక్రమం.

---

ఈ గ్రామం జాపల్లి వెంకటాద్రిమారావుగారి కుటుంబమువారికి శాకరి మదస్తుకింద యివ్వబడియున్నది. దీనిపైన వచ్చు ఆదాయము వారికే చెందును. గాన దీనికి అధికారులు జాపల్లివారే!

సన్ 1340 ఫసలిలో ఈ గ్రామ రైతులలో పరిధనరావు సజ్జవేసిరి. సజ్జకోత అయిన వెనుక కొందరు నిమ్మచెట్లను వేసిరి. నిమ్మచెట్లకు మైళ్లవారి సిస్తు యం 1 కి రు 17-0-0 లు.పూర్వము నిమ్మచెట్లు కాపుకువచ్చువరకు అనగా 9 సంవత్సరములు మైళ్లవారి కిస్తు తీసుకొనుటలేదు. నేటిపాలకులు నిమ్మచెట్లువేసిన దినముమొదలు మైళ్లవారి కిస్తువసూలు చేస్తున్నారు. దానిలో గూడ మరయొక అక్రమము

మైళ్లవారికిస్తు వసూలు చేసినదానికి తిరుగా మొలుము రేటు వసూలుచేయరు. ఇప్పటి మొలంరేటు రు 5- లు మైళ్లవారి రేటు రు 17-0-0 లుకల్ల రు 22 లు వసూలుచేసిరి. ఇట్లు పీల్చివేసినయెడల రైతులెట్లు బ్రతుకుటలో పారకులే గమనింతురుగాక.

(సంవాదం)

---

# వేంకటగిరి వార్తలు.

---

## మొలుగు బంటుచే అపాయము

(మా స్వకీయ విలేఖరి.)

తే 7-10-32 న వేంకటగిరి మహారాజాగారి 2 వ కుమారులుగారు. వారి బృందముతో బి కన్నాగుంట సమీపమున వున్న పెద్దగుంట ఖండ్రిగ అను అడవి ప్రదేశమునకు వేటకు వెళ్ళియుండిరి. వేటలో ఒక ఎలుగుబంటు రాగా బాలాసాహేబు అను అతను తుపాకితో కాల్చగా కాలుదెగి పడిబడి భుజముపమలిరుది. పలుమారు పిల్లుమీద గోళ్ళతో మొలుగు కొట్టినది. ప్రక్కమాటలో నుండు వారు రేకులవేసి మొలుగును వెళ్ళగొట్టిరి. అతనిని మోటారులో తీసికొని వచ్చి నైద్యశాలలో డాక్టరుగారిచే చికిత్స చేయబడుచున్నారు. ప్రాణాపాయములేదని తెలియుచున్నది.

---

# శ్రీకాళహస్తి.

రయితుల, అమాయకత్వము.

సుప్రసిద్ధ రయితుసోదర సోదరీమణులారా!

ప్రముఖులారా!

చిత్తూరు జిల్లాబోర్డు తాలూకాబోర్డుల ఎలక్షన్లు 15-11-32 వ తారీఖున జరుగనున్నవి. అభ్యర్థులలో నధిక సంఖ్యాకులు రయితులుగా యుండియు క్రింద వివరించియుండు కారణములవల్ల అభ్యర్థి పదవులు జమీందారు లకే యగునటుల తోచుచున్నది.

1. జమీందారుల మేలు భవనములందు రయితులకు జరుగు విందులు. సమాన గౌరవము లిచ్చుట.
2. రెడ్లు నాయుడుగార్లు. ఈ జమీందారీ గ్రామములందు. మణియములుగాను. ఆముల్‌దార్లుగా నుండుట.
3. వీరశైవము వల్లను. శేక శిస్తు మొదలగు ఋణములువల్లను వార్లే నాశ్రయించుట.

మరియు జమీందారీ రయితు, కృషీవలుడు, మొదలగు వార్తాపత్రికలుండియు వాటి యుద్దేశము శ్రీ కాళహస్తి ప్రాంత్యముల ఫలించునట్లుగా తోచుటలేదు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలనమందు జరుగుచుండు. ఎస్టేట్ ల్యాండ్ ఆక్టు సవరణ బిల్లు మొదలు భవిష్యత్తు రానున్న శాసనము లందా ధారమును కలిగించుకొను నెంచు జమీందార్ల యొక్కయు, రైతులయొక్కయు, పోరాటమును విశదపరచు రంజాపూరు సభా ఫిర్యాదును గమనించకయున్ను, భవిష్యత్తు నూహించకయే, మా రైతు సోదరులు జమీందార్లయొక్క తాత్కాలిక మాయలకు లోనుగాకుందురుగాక. భవిష్యత్తునూహించి మనము స్థానిక సంస్థలకున్ను శాసనసభలకున్ను. జమీందారులగాని, వారి పక్షీయులుగాని, సమ్మతుల (ఓట్లు) నిచ్చి పంపకూడదను సంగతిని మన మెంబోవులకు వచ్చు కేర్పుకొను సుప్రసిద్ధ రైతుపక్ష ప్రముఖులను గమనించి సమ్మతులనివ్వ ప్రార్థించుచున్నాను. మరియు రైతుపక్ష నిష్కళంక ప్రముఖులెవరైనను ఈప్రాంతమున పర్యటనముగావించి జమీందారుల వలలో నిద్రించు మా రైతుప్రముఖులను మేల్కొల్పుదురుగాక. రైతుపక్షమునకు జై

(ఒక విలేఖరి.)

# పత్రిక దీనావస్థ.

2-3-30 తేదినుండి మధ్య మధ్య గలుగు అంతరాయములు తప్పించుకొని జమీందారీ రైతు పత్రిక నేట్లో దినగండములతో నడుపుచున్నాము. లక్షలాది జమీందారీ రైతులు గలిగియు ఒక్క పత్రికను పోషింపలేకపోవుట విచారకరము. జమీందారుల మొగమాటముచే రైతుబాధలప్రకటించుటకు యితరపత్రికలు వెనుదీయుచున్నపుడు రైతులైనను నిష్పక్షపాతముగా తమకష్టముల ప్రకటించుకొనుటకు పత్రిక అవసరముకదా! జమీందారులు లక్షలాదిధనమును ధారబోసి పత్రికలను, పార్టీని నడుపుకొనుచున్నారు. జస్టిసువారుమాత్రమే జస్టిసుపార్టీపత్రికలకును, పార్టీ నడుపుటకును లక్షల వరకు పెట్టిరట. మనపత్రికస్థితి యేది? ఆంధ్రదేశము మొత్తముమీద ఒకవారపత్రికను పోషింపలేకున్నాము. వేలు, లక్షలివ్వలేకపోయినను సం|| చందా రు 4-0-0 లు ఇచ్చుటకు సమయము చేతులాడుటలేదు. సంవత్సరములాది పత్రికలు పంపినను చందా అడిగినంతనే కళ్ళనీళ్ళు గార్చువారెందరో గలరు. జమీందారుజవానుకు ఒకదఫా యిచ్చినదానిలో నంతలేదు మొత్తము. సోదరులారా! కష్టములో కష్టమనుకొని పత్రికను పోషింపకున్న ఎట్లు? ఇప్పటివరకెందరో ఉదారమహాశయులు వందలాది గుప్తదానముల నిచ్చి పత్రికను పోషించుచున్నారు. ఎంతకాలమిట్లు జరుగగలదు? శనివారమువచ్చినంతనే పోస్టుస్టాంపులకు డబ్బుసంపాదింపలేక కళ్ళనీళ్ళుపడిపోవుచున్నవి. యెన్ని ఉత్తరములు వ్రాసినను జవాబుండదు. వి. పి. లు పంపిన అన్నితిరుగావచ్చును. ప్రతిగ్రామమువెళ్ళి ఏజెంట్లు తిరుగుట కెట్లుసాధ్యము. అప్పటికి కొన్నిచోట్ల ఏజెంట్లను నియమించితిమి. వారుప్రతిపూట కడప కడప తిరిగినను వారికీకేకలు సఫలముగుటలేదు. జమీందారీ రయితు సోదరులారా! ఇంకనయినను మా కష్టములగమనించి తమరి చందా ధనమును వెంటనేపంపినయెడ్ల వ్యారాపంపియు, ఇతరుల ప్రోత్సాహించియు, పత్రికను పోషించవలెనని ప్రార్థించుచున్నాము.

పత్రికనిర్వాహకులు.

# సమకాలికాభిప్రాయము.

ఆంధ్రపత్రిక నవంబరు 2 తేది సంపాదకీయము.

మద్రాసు ఎస్టేట్సులాండు సవరణచట్టము.

శ్రీ సత్యనారాయణ చౌదరిగారి మద్రాసు ఎస్టేట్సులాండు సవరణచట్టము మొన్నటిదినము శాసనసభలో ప్రవేశపెట్టబడినది. ప్రభుత్వచట్ట మిదివరకే ప్రవేశపెట్టబడి సెలెక్టుకమిటీ రిపోర్టుగూడ వెలువడెను. ఇయ్యది రైతుల యామోదము బడయలేదని స్పష్టమయ్యెను. సత్యనారాయణచౌదరిగారి చట్టముగూడ సెలెక్టుకమిటీకంపబడి, వారిరిపోర్టు వెలువడువరకు ప్రభుత్వచట్టవిచారణను నిలిపియుంచుట కనీస ధర్మముగును. రెండుచట్టములను మదరాసు శాసనసభవారొక్కపర్యాయమే చర్చించుటకు ప్రభుత్వమువారు అవకాశమీయని యెడల, జమీందారీరైతులకు తీరనిఅన్యాయము గలిగి వీరికిని జమీందారులకును మధ్య మనస్పర్థలు బలమగుట తప్ప వేరు లాభము గలుగదు.

# వెంకటగిరి రైతులకు విన్నపము.

రైతు సోదరులారా!

1342 ఫసలీకి కంచెలను రైతులు వెంటనే తీసుకొనవలెనని కోరుచున్నాము. పైకము వెంటనే చెల్లించుటకు వసతిలేని గ్రామస్థులు ప్రోనోట్లను అయినను వ్రాసి యిచ్చి కంచెలను తీసుకొన ప్రార్థించుచున్నాము. మేముకూడా అటే చేయుచున్నాము.

ఇట్లు,

(Sd) అల్లం పిచ్చిరెడ్డి, (మాధవయ్యపాలెం.)
,, కాసరం చెంచురెడ్డి, (మోపూరు.)
,, జూపల్లి రామకృష్ణరావు, (అల్తూరుపాడు.)
,, మెట్టూరు గోవిందరెడ్డి, (తిర్ణంపాడు.)
,, మాదమాల వేమారెడ్డి, (దేవులపల్లి.)
,, కోలా నరసప్పనాయుడు, (వెంటులూరు.)

9-11-1932.

# రైతుల బిల్లు.

31—10—32 తేదీ శాసనసభలో చలసాని సత్యనారాయణ చౌదరిగారిచే ప్రవేశపెట్టబడిన ఎస్టేట్సు ల్యాండు అక్టుసవరణ బిల్లులో-

(1) సుక్తి, బంజరు, ముజరాలు (రిమీషన్)

(2) నీటివసతుల రీసేరును గూర్చి ముఖ్యమార్పు.

(3) కంచెలలో కేఖదాలు (అక్రిజర్వు)

ఈ వగైరా ముఖ్యమార్పులు గలవు.

గాన ఈబిల్లును శాసనసభలో గెలిపించుకొనుటకు జమీందారీ రైతులు కృషిసలుపవలెను.

మునుస్వామి నాయుడుగారును మరికొందరును నీహక్కులకై పోరాడుటకు సిద్ధముగా నున్నారు.

నీవేమి నిద్రపోవుచున్నావు?

## రాగల యుగమున నీకృషియేమి?

నీయొక్క హక్కును వ్యర్థపరచక, నీకై నిరంతరమును పోరాడు, రైతుప్రతినిధికే సీటునిచ్చి గెలిపించవలెను.

## అందుకు నేడేమి చేయవలెను?

తాలూకాబోర్డు, జిల్లాబోర్డులకు నీప్రతినిధుల నెన్నుకొని జమీందారు పార్టీవారిని ఓడగొట్టినచో, వీరేరేపు శాసనసభకు జమీందార్ల నోడగొట్టుదురు.

అట్లుచేయకపోతివా! నీవేగాక నీవారిని సైతము అధోగతికి తోసిన వాడవగుదువు.

జమీందారీ రైతుబిడ్డా! జాగ్రత్త!!

కందుకూరు, కావలి, బోర్డుల నామినేషనుల తేదులుమాత్రము మారినవి. తక్కినవి మార్పులేదు

సంపాదకుడు, ముద్రాపకుడు, నెల్లూరు, వెంకటాద్రిమానాయుడు, జమీందారీరైతు ముద్రాలయం, గాంధిపేట్, నెల్లూరు.